# వైసీపీ రౌడీ రాజకీయాలు మానుకోవాలి



8 లో

తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
08 సోమవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08



# బత్యాల కు రాయబారం

- ఫలించేనా? వికటించెనా?
- ఎమ్మెల్సీ ఆఫర్,,
- ఎమ్మెల్యే కావాలంటున్న భత్యాల
- అధిష్టానంతో భేటీకి రంగం సిద్ధం

అన్నమయ్యజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట టిడిపి ఇన్‌చార్జి బత్యాల చెంగల్రాయులకు అధిష్టానం నుండి రాయబార సమాచారం అందింది. ఇటీవల ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంకు సుగవాసి బాల సుబ్రమణ్యం టికెట్ కేటాయించడంతో అసంతృప్తిగా ఉన్న బత్యాల ఇటీవల రాజంపేట రైల్వే కోడూరు ప్రాంతంలో తన బల నిరూపనని ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని గత ఐదేళ్లుగా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు తాను పాటుపడ్డానని ఆయన తెలియజేస్తూ, రాజంపేట అసెంబ్లీ స్థానాన్ని అధిష్టానం పునరాలోచించి తనకే కేటాయించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా వరుస సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుంటూ ఇండిపెండెంట్‌గా ముందుకు వెళ్లాలా లేక ఇతర దారులలో వెళ్లాలా అని సమాలోచనలు జరుపుతున్నారు. ఇదే విషయంపై టిడిపి అధిష్టానం చర్చలకు రావాలని బత్యాలకు రాయబారం పంపింది.

**ఎమ్మెల్సీ ఇచ్చి, మంత్రివర్గంలో తీసుకుంటాం..**

రాజంపేట అసెంబ్లీ టికెట్‌ను నిరాకరించిన సందర్భంగా బత్యాల టిడిపి అధిష్టానం ఎమ్మెల్సీ ఆఫర్‌ను ఇచ్చినట్లు సమాచారం. అలాగే పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రివర్గంలో తీర్చుకునే ఆలోచన కూడా చేస్తున్నట్లు రాయబారం పంపడం జరిగిందని విశ్వసనీయ సమాచారం. దీనిపై బత్యాల కూడా వివరణ ఇస్తూ ఎమ్మెల్సీ, మంత్రి పదవులు ప్రస్తుత టిడిపి అభ్యర్థికిచ్చి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం తనకు ఇవ్వాలని, తాను ఎమ్మెల్యే గానే పోటీ చేయదలుచుకున్నానని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజంపేటలో పోటీ చేసి తీరుతానని కార్యకర్తలకు తేల్చి చెబుతూ, అధిష్టానానికి కూడా కబురు పంపారు. ఇదే విషయంపై బత్యాల టిడిపి అధిష్టానం మధ్య అతి త్వరలోనే భేటి జరగనున్నట్లు సమాచారం. మరి చూడాలి ఏం జరుగుతుందో.

# తొలి అడుగుకు బ్రహ్మరథం



## అడుగడుగున ప్రజానీరాజనం
## కూటమి అభ్యర్థి ప్రచారానికి జేజేలు
## చిట్వేటి మండలంలో ప్రచారాన్ని ప్రారంభించిన ఉమ్మడి అభ్యర్థి
## హాజరైన టిడిపి జనసేన బిజెపి నాయకులు



చిట్వేలి, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి తొలి అడుగుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆదివారం రైల్వే కోడూరు నియోజకవర్గ చిట్వేలి మండలం రాజు కుంట, చింతల చెలిక గ్రామాలలో టిడిపి రైల్వే కోడూరు ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఇన్‌చార్జ్ కస్తూరి విశ్వనాథ్ నాయుడు, జనసేన, బిజెపి నాయకులు, ఉమ్మడి కార్యకర్తల సమక్షంలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ కోడూరులో కచ్చితంగా అత్యధిక మెజారిటీతో ఉమ్మడి అభ్యర్థి విజయం సాధిస్తారని, అందుకోసం పార్టీ మొత్తం కేడర్ ను కలుపుకొని పోవడం జరుగుతుందనీ తెలియజేశారు. నాలుగు సార్లు గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే రైల్వేకోడూరకు చేసిందేమీ లేదని, రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థి విజయం సాధించడం తప్పనిసరి అని, ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గ రూపురేఖలే మారుతాయని, ముఖ్యంగా చిట్వేలు మండలంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

**ప్రత్యేక ఆకర్షణగా ముక్కా కుటుంబం**

ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్ ప్రచార కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ముక్కారూపానందరెడ్డి కుటుంబం నిలిచింది. గతంలోనే అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో ఇక్కడి ప్రజలకు వారి కుటుంబం దగ్గర కావడంతో ఆదివారం జరిగిన ప్రచార కార్యక్రమంలో ప్రజలు వారికి బ్రహ్మానందం పట్టారు. ముక్కారూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డీ, రూపానంద రెడ్డి 4లో

# సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**పక్కా ప్రణాళిక ఎన్నికలను విజయవంతం చేయాలి**
**గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోపాలను పునరావృతం కాకుండా చూడాలి**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్**



రాయచోటి, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ రిటర్నింగ్ అధికారులు, జిల్లా మరియు మండల స్థాయి నోడల్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఆదివారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లా, మండల స్థాయి నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ అంశంలో తీసుకున్న చర్యలపై నియోజకవర్గం వారీగా కూలంకషంగా సమీక్షించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోపాలను పునరావృతం కాకుండా చూడాలన్నారు. మ్యాన్ పవర్‌లో భాగంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, నోడల్ అధికారులు సెక్టరుల అధికారులు వీవిటి ఎస్ ఎస్ టి అధర్ సెక్రటేరియల్ అధికారులకు ఐడి కార్డులు జారీ చేయాలన్నారు. మెటీరియల్ మేనేజ్మెంట్ కు సంబంధించి రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్ కౌంటింగ్ ఏర్పాట్లను పక్కా ప్రణాళికను రూపొందించుకొని పూర్తి చేసుకోవాలన్నారు. మెటీరియల్ మేనేజ్మెంట్ లో భాగంగా సీఈఓ 2లో

## ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం

### వైకాపా యువనాయకులు నల్లగుండ్ల మల్లికార్జున రెడ్డి



కురబలకోట, మేజర్‌న్యూస్: ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని నల్లగుండ్ల మల్లికార్జున రెడ్డి (అలియాస్ మల్లి) స్పష్టం చేశారు. తంబళ్లపల్లె మండలం, గోపిదిన్నె పంచాయతీ చెరువు ముందరపల్లికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు, సాయి కన్‌స్ట్రక్షన్స్ అధినేత, రియల్టర్ నల్లగుండ్ల మల్లికార్జున రెడ్డి (బెంగళూరు మల్లి) హేమలతరెడ్డి దంపతులు ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ సహాయం చేయడానికి ముందుంటారు. మరో మారు గోపిదిన్నె కస్పాతోపాటు దళిత వాడలో ఆలయాల నిర్మాణాలకు విరాళం ప్రకటించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. గోపిదిన్నె దళితవాడలో ని రామాలయ నిర్మాణానికి రూ.50001, గోపిదిన్నె కస్పాలోని 50 ఏళ్ల పురాతన చరిత్ర కలిగిన ఆలయానికి టైల్స్ నిమిత్తం రూ.25000 నిధులను ఆలయ నిర్మాణకర్తలకు నల్లగుండ్ల మల్లికార్జున రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్తలు మాట్లాడుతూ మల్లికార్జునరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాల తో పాటు దైవకార్యాలకు, ఆలయాల జీర్ణోద్ధరణకు, కష్టాలలో ఉన్న నిరుపేదలకు దానధర్మాలు చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. ఆయన కుటుంబానికి సర్వదా రుణపడి ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరి నిరుపేదల సేవలో తరించాలని ఆ మల్లయ్య కొండ మహాశివున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా తనకున్న దాంట్లో ఎంతో కొంత నిరుపేదలకు సహాయం చేస్తే ఆ మల్లయ్య కొండ మహాశివునికి సేవ చేసినంత పుణ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువనేతలు కోసువారిపల్లి కిషోర్‌కుమార్ రెడ్డి, ఎర్రగుండ్లపల్లె శివారెడ్డి, వైకాపా నాయకులు, దళితవాడ ప్రజలు పాల్గొన్నారు.

## తి.తి.దే. ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

రాజంపేట, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను పట్టణంలోని మెయిన్ బజారులో గల ఆంజనేయ స్వామి దేవాలయము నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, ఆధ్యాత్మిక ప్రవచకులు కొత్త నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది రోజున 9:30 గంటలకు వేద పండితులు యతిరాజం హరినాధ శర్మచే పంచాంగ శ్రవణం, అనంతరం ఉగాది పచ్చడి ప్రసాద వితరణ ఉంటుందని, భక్తులు విరివిగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

## వైసీపీ భూస్థాపితం కావడం ఖాయం

### డాక్టర్ మల్లెల రెడ్డి భాష



పీలేరు మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైఎస్సార్సీపీనివచ్చే ఎన్నికల్లో భూస్థాపితం చేయటం ఖాయమని ప్రజలు ఐదు సంవత్సరాలు నరకం అనుభవించారని ఎదురు మాట్లాడిన వారందరిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన సంఘటనలు ప్రజలు మరిచిపోలేదని టిడిపి సీనియర్ నాయకులు పీలేరు మాజీ జడ్పిటిసి సభ్యుడు మాజీ సర్పంచ్ డాక్టర్ మల్లెల రెడ్డి భాష ఆదివారం తెలిపారు. ఒక్కసారి ఓటు వేయండి అభివృద్ధి చేసి చూపిస్తానని వేడుకుంటే ఆయన తండ్రి వైయస్సార్ రాజశేఖర్ మంచితనాన్ని చూసి ఓటు వేశారని అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి లోని ప్రజా వేదికను కూల్చారని అప్పటినుండి ఇప్పటివరకు రాక్షస పాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి ఇంతవరకు ఒకసారి కూడా జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదని రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేదని డిప్ ఇరిగేషన్ క ప్రాధాన్యత ఇవ్వలేదని వ్యవసాయ రంగంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ బియ్యంతో రేషన్ కార్డుదారులు గడుపుతున్నారని ఏపీ ప్రభుత్వం ఒక్క బియ్యపు గింజ కూడా ఇవ్వలేదని చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల పాలనలో పనికి ఆహార పథకం కింద పేద కూలీల ఇండ్లలో గాదెల నిండా బియ్యం ఉండదని ఎండాకాలంలో పశుపోషణ కేంద్రాలను ఏర్పాటు చేశారని సంక్రాంతి కనుక రంజాన్ తోఫా ను పంపిణీ చేస్తూ పేదలను ఆదుకున్నారని వచ్చే నెలలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డి గెలుస్తారని రెడ్డి భాషా తెలిపారు.

# సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

మొదటిపేజీ తరువాయి

కార్యాలయం నుంచి వచ్చిన మెటీరియల్ చెక్ చేసుకోవాలన్నారు. ఈవీఎం మేనేజ్మెంట్ లో భాగంగా ఫస్ట్ రాండమైజేషన్, కమిషనింగ్ తర్వాత ఏవైనా డిఫెక్ట్ ఉంటే వాటిని వెంటనే మార్చాలన్నారు. ఎన్నికలలో పోలీస్ శాఖ తో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా నగదు, బంగారు, వెండి, మద్యం, గంజాయి, వస్తువుల రవాణా, లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు హక్కు వినియోగం, కొత్త ఓటర్ల నమోదుకు ఓటరు చైతన్య కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు ముందు జాగ్రత్తగా ఈవీఎంలు, వివి ప్యాట్‌లను అవసరమైన మేరకు రిజర్వులో ఉంచుకోవాలని సూచించారు. తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా శాంతియుత స్వేచ్ఛ వాతావరణంలో ఎన్నికలు జరిగేలా బాధ్యతాయుతంగా పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్‌ఓ సత్యనారాయణ రావు, ఆర్డీవోలు, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లా, మండల స్థాయి నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కొలిశెట్టి పవన్



బద్వేలు మేజర్‌న్యూస్: భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బద్వేలు పట్టణం అశోక్ నగర్ కు చెందిన కొలిశెట్టి పవన్ కుమార్ ను నియమించి నట్లు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి, పార్టీ పదవి ఇచ్చి సహకరించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి, కడప పార్లమెంట్ ఇన్‌చార్జ్ బొమ్మన సుబ్బరాయుడు లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు.

# ఘనంగా గంగమ్మ జాతర





చెన్నూరు మేజర్‌న్యూస్ : మండలంలోని చెన్నూరు బస్టాండ్ సమీపంలో పీర్ల సావిడి వద్ద ఆదివారం గంగమ్మ,పెద్దమ్మ జాతర ఘనంగా జరిగింది. అమ్మవార్లను దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. శనివారం రాత్రి నుంచి ప్రారంభమైన జాతర మహోత్సవం చెన్నూరులోని పుర వీధులలో గంగమ్మ,పెద్దమ్మ అమ్మవార్లను బాణాసంచ పేలుస్తూ డప్పుల వాయిద్యాలతో ఊరేగింపుగా ఆదివారం వేకువజామున ఇరువురు అమ్మవార్లు కొలువుదీర్చారు. బోనాలతో వచ్చి జంతుబలులు సమర్పించి అమ్మవార్లకు మొక్కుబడులు చెల్లించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని అమ్మవార్లు కొలువుదీరిన దగ్గర కమిటీ నిర్వాహకులు చలువ పందిర్లు ఏర్పాటు చేశారు.అలాగే విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ లైన్ భక్తులతో కిక్కిరిశాయి.భక్తుల కొరకు కమిటీ నిర్వాహకులు మంచినీరు,మజ్జిగ ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చెన్నూరు సిఐ పార్థసారథి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.రాత్రి అమ్మవార్ల వద్ద భజనలు చేశారు.

## గంగమ్మ తల్లి దయవుంటే అన్నీఉన్నట్టే

### చైర్మన్ విశ్వనాథ రెడ్డి, ఈవో సురేష్‌కుమార్ రెడ్డి





చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: గంగమ్మ తల్లి దయ వుంటే అన్నీఉన్నట్టే అని ఆలయ చైర్మన్ బుసిరెడ్డి విశ్వనాథ రెడ్డి, ఈవో సురేష్‌కుమార్ రెడ్డిలు అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవత దేవస్థానంలో జాతర అనంతరం చివరి ఆదివారం గంగమ్మ తల్లికి శాకాంబరీ దేవి అలంకారం చేయడం జరుగుతుందని చెప్పారు. ఆకలి దప్పికలతో అలమటిస్తున్న సమస్త ప్రాణికోటిని ఆ తల్లి శతాక్షి అయి, సహస్రాక్ష అయి అప్పటి కప్పుడు కూరగాయలు ఆకుకూరలు సృష్టించి భూతకోటి ఆకలి బాధను తీర్చి శాకంబరీ దేవిగా అనుగ్రహించినట్లు మనకు దుర్గా సప్తశతి గ్రంథం తెలియజేస్తోందని చెప్పారు. అలాగే మన మండలం, మన జిల్లా, మన రాష్ట్రం అలాగే దేశం కరువుకాటకములు తొలగి సకాలంలో వర్షాలు కురిసి మన భారతావని సస్యశ్యామలం కావాలని కోరుతూ జగన్మాత శ్రీ శ్రీ గంగమ్మ తల్లికి ఆదివారం వివిధ రకాల కూరగాయలు పువ్వులతో శాకాంబరి దేవి అలంకారం. ఈ తల్లిని దర్శించిన వారికి అన్న వస్త్రాలకు కొదవుండదన్నారు. అన్నపూర్ణ అయి జ్ఞాన వైరాగ్యములను కూడా ప్రసాదించగల ముగ్గురమ్మల మూలపుటమ్మను దర్శించుకుని తరించాలని కోరారు ఈ కార్యక్రమం లో మాజీ చైర్మన్ గొంగల్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి ఆలయ పూజారులు రామచంద్ర రావు, హరిక్రిష్ణ, భాస్కర్, భక్తుడు చెన్నకేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



చెన్నూరు మేజర్‌న్యూస్: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండల పరిధిలోని ఇర్ఫాన్ సర్కిల్ జీత్ దాబా సమీపంలోని రాజంపేట బైపాస్ రోడ్డుపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శనివారం రాత్రి జీత్ దాబా వద్ద గుర్తు తెలియని వాహనం వ్యక్తిని ఢీకొట్టి వెళ్లిపోవడంతో వ్యక్తి అక్కడికక్కడే చనిపోవడం జరిగిందని చనిపోయిన వ్యక్తి వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో ఆచూకీ తెలియలేదని వ్యక్తి మృతదేహాన్ని కడప రిమ్స్ మార్చురీలో ఉంచినట్లు తెలిపారు.కావున మృతి చెందిన వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు చెన్నూరు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## అందుబాటులోనికి కడప డయాబెటీస్ సెంటర్ : డా॥ షేక్ తస్విమ్



కడప సిటి, మేజర్‌న్యూస్ : గత ఏడు సంవత్సరాలుగా చెన్నైలోని డా॥ మోహన్ డయాబెటీస్ ఎడుకేషన్ అకాడమిలో పనిచేసి ఎంతో అనుభవం ఉన్న డా. షేక్ తస్విమ్ ఆదివారం ద్వారకానగర్‌లోని ఎస్బిఐ ఎదురుగా కడప డయాబిటిస్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతు డయాబేటీస్ సెంటర్ నందు అత్యాధునిక పరికరాలతో అన్ని రకముల ల్యాబ్ సౌకర్యం కలదని, షుగర్, బిపి, వ్యాధిగ్రస్తులకు అన్నివేళలా చికిత్స చేయబడుతుందన్నారు. కడప నగర ప్రజలకు ఉచిత క్యాంపులు నిర్వహిస్తామన్నారు. మా హాస్పిటల్ వేళలు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అలాగే సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు చికిత్స చేయబడుతుందన్నారు. అనంతరం ఎంఎం హాస్పిటల్ పిఆర్వో ఫరీద్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా మోహన్ డయాబెటిస్ సెంటర్ చెన్నై నందు పనిచేసి ఎంతో అనుభవజ్ఞులైన డాక్టర్ షేక్ తస్విమ్ మంచి పేరు గడించిందన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్సలు అందించగలరన్నారు. అలాగే కడప నగర ప్రజలకు డయాబెటిస్ సేవలు అందించాలని డాక్టర్ షేక్ తస్విమ్ అన్నారు. పేద ప్రజలకు సేవలందించాలని కడపలో డయాబెటిస్ సెంటర్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషదగ్గ విషయమన్నారు. అలాగే కడప ప్రజలు తమ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, నగరంలోని ప్రముఖ డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ అరెస్టు అక్రమం

## ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు




కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు అక్రమమని, బీజేపీ పతనానికి ఇది నాంది పలక బోతోందని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ తిరుమల రెడ్డి అన్నారు ఆదివారం ఆప్ అధినేత అరవింద్ కేజ్రివాల్ పై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు,ప్రతిపక్షాల నాయకులను అరెస్ట్ చేసి ఇబ్బంది పెట్టాలను కోవడం నరేంద్ర మోడీ మూర్ఖత్వమని విరుచుకుపడ్డారు. బీజేపీ పార్టీ మాత్రమే ఈ దేశాన్ని పరిపాలించాలని కలలు కనడం విడ్డూరమన్నారు చెప్పారు. కానీ ప్రజాస్వామ్య భారతదేశంలో ఒక్క ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమే ఈ భారతదేశానికి బావి భారత ప్రధాని అరవింద్ కేజ్రివాల్ మాత్రమే అవుతారని ముందే గ్రహించి అరవింద కేజ్రీవాల్ పైన అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం శోచనీయమన్నారు అరెస్టుకు నిరసనగా దేశవ్యాప్తంగా నిరసనల సెగ బిజెపికి తగులు తోందని చెప్పారు. కేజ్రీవాల్ కేసుల నుంచి కడిగిన ముత్యముల బైటికి రావడం ఖాయమని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ బంధుమిత్రులు, భారతదేశంలోని కోట్లాది మంది ప్రజలు ముందుకు వచ్చి నిరసన కార్యక్రమాలు, కేంద్ర కమిటీ, రాష్ట్ర శాఖ అదేశాల మేరకు ఒక్కరోజు శాంతి యుత ఉపవాస దీక్షలు కడప జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీ అఫీస్‌లో పార్లమెంట్ ఇన్‌చార్జి సాజిద్ అధ్యక్షతన జరిగింది ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి, జిల్లా యూత్ వింగ్ అధ్యక్షుడు అరిఫ్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శశి కుమార్ చౌదరి, జిల్లా లేబర్ వింగ్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జిల్లా వాలంటీర్‌లు విష్ణు, తరుణ్, బీజేపీ నేతలకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అందరూ పిలుపు ఇవ్వడం జరిగింది. అలాగే బీజేపీ తో జత కడుతున్న పార్టీలను రాష్ట్రంలో, దేశంలోని మిత్రులు అందరికి బుద్ధి చెప్పాలని అందరూ నాయకులు పిలుపునిచ్చారు.

# అగ్ని ప్రమాదానికి గుడిసె దగ్ధం



వేంపల్లె మేజర్‌నూస్: అగ్ని ప్రమాదానికి గుడిసె పూర్తిగా దగ్ధమయ్యింది. దీంతో దాదాపు రూ. 2 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఖాజా హుస్సేన్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో ఖాజా హుస్సేన్ గత కొద్ది ఏళ్లుగా గుడిసె వేసుకొని జీవన బ్రతుకు కోసం కొలిమి పెట్టుకోవడం జరిగింది. ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు గుడిసెకు నిప్పు పెట్టడంతో దానికి తోడు ఎండ తీవ్రత ఎక్కువగా కావడంతో గుడిసె దగ్ధమైంది. అగ్ని మంటలు ఎక్కువ కావడంతో స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి అగ్నిమాపకం కేంద్ర సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. అయితే అప్పటికే గుడిసెలో ఉన్న చక్క (కలప) సామాగ్రి పూర్తిగా కాలిపోవడం జరిగిందని బాధితుడు ఖాజా హుస్సేన్ వాపోయారు. కుటుంబ పోషణ కోసం పెట్టుకున్న కొలిమి పూర్తిగా దగ్ధం కావడంతో కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రూ. 2 లక్షల కలప సామాన్లు కాలి పోయాయని బాధపడ్డారు. పండుగ సమయంలో ఇలాంటి సంఘటన జరగడం కుటుంబంపై అదనపు భారం పడిందన్నారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# రక్తదానం చేసిన జర్నలిస్ట్ పుల్లయ్య



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: కడప జిల్లా పోరుమామిళ్లలోని ప్రసాద్ హాస్పిటల్ నందు తుపాకుల తిరుమల దేవి కాన్పు కొరకు చేరగా, హాస్పిటల్ సిబ్బంది ఓ పాజిటివ్ రక్తాన్ని ఏర్పాటు చేసుకోమన్నారు. పేషంట్ బంధువులు రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించగా మాస్టర్‌కి టీవీ కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వరికుంట్ల పుల్లయ్య రక్తదానం చేయడం జరిగింది . తిరుమల దేవికుటుంబ సభ్యులు పుల్లయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు.

# దివ్యాంగులకు నిత్యవసరాల వితరణ



పులివెందుల టౌన్, మెజర్‌న్యూస్:–పులివెందుల పట్టణంలోని ముత్యాల వారి వీధిలో గత ఆరు దశాబ్దాలుగా దస్తావేజు లేఖకునిగా, రిజిస్ట్రేషన్ స్టాంపుల విక్రేతగా, నీతి నిజాయితీగా పట్టణ ప్రజలకు విశిష్టమైన సేవలు అందించిన అరిగెల తిరుపతయ్య గతయేడాది ఆకస్మికంగా మృతిచెందడం తీరనిలోటని, ఆయన మంచితనం మూర్తీభవించినవ్యక్తిగా, అందరివాడుగా, ఆజాత శత్రువుగా పేరుగాంచారని, ఆయన స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు దివ్యాంగులకు చేయూతనందించడం అభినందనీయమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. స్వర్గీయ అరిగెల తిరుపతయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు అరిగెల భరత్, లహరి తదితర కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో వారు తిరుపతయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం తిరుపతయ్య కుటుంబ సభ్యులు అందజేసిన నిత్యవసర సరుకులను 20 దివ్యాంగుల కుటుంబాలకు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య కుమారుడు అరిగెల భరత్, కుమార్తె లహరి, వినోద్ కుమార్, వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సంయుక్త కార్యదర్శి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

మదనపల్లె,మేజర్‌న్యూస్: నాటు సారా అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి బుధవారం నిమ్మనపల్లి %ూ×% లోకేష్ రెడ్డి మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .. మండలంలోని కొండయ్యగారిపల్లికి చెందిన పల్లపు రవి సుమారు 12 లీటర్ల నాటు సారా తీసుకుని గ్రామానికి వస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి నిందితున్ని అదుపులోకి తీసుకొన్నట్లు చెప్పారు. పట్టుబడిన వ్యక్తి వద్ద నాటు సారా సీజ్ చేసిన అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ జరిపి అతనిపై కేసు నమోదుచేసి అరెస్టు చేశామన్నారు

# సమాజ శ్రేయస్సే కవుల ఆకాంక్ష



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: కవులు సమాజ శ్రేయస్సును కాంక్షిస్తారని, ఉత్తమ సమాజం ఎలా ఉండాలో సూచిస్తారని, నైతిక విలువలతో కూడిన సమాజం ఆరోగ్యకరమైనదని భావిస్తారని యోగి వేమన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర్‌రెడ్డి అన్నారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మునిరావువీధిలోని సంస్థ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ ముందస్తు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య ఎన్. ఈశ్వర్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కవులు సమాజానికి దిశా నిర్దేశనం చేయగలరని, నిరంతరం సమాజ శ్రేయస్సు కోసమే తపిస్తారన్నారు. సంస్థ ప్యాట్రన్ పద్మప్రియ చంద్రారెడ్డి మాట్లాడుతూ రాయలసీమ టూరిజం సంస్థ సాంస్కృతిక విభాగం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, సంప్రదాయమైన పండుగలన్నింటినీ మతాలకు అతీతంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. కొండూరు జనార్ధన రాజు మాట్లాడుతూ ఉగాది సంప్రదాయాల్లో ప్రధానమైనది కవి సమ్మేళనమని, తమ సంస్థ కవులతో కొందరితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అనంతరం డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, క.వి. రమణారెడ్డి, కల్లూరు బాల యల్లారెడ్డి, మధుబాబు ఉగాది కవితలను వినిపించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో విజయ్ కుమార్ బాబు, బాబు, శివరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కవులను ఘనంగా సత్కరించారు.

# భక్తిశ్రద్ధలతో షబే ఖదర్ (బడే రాత్) ప్రత్యేక నమాజులు



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నా పెద్ద పురుషులు మహిళలు అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎంతో భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తారు. అంతేకాకుండా రంజాన్ మాసం లో ఘన కీర్తి కలిగిన షబ్బేఖదర్ రాత్రి (26 వ ఉపవాసం రోజు అర్ధరాత్రి నుంచి 27వ తేదీ తెల్లవారే వరకు) ముస్లింలు ప్రతి ఒక్కరూ ఎంతో భక్తి శ్రద్ధలతో తెల్లవారే వరకు రాత్రంతా మేలుకొని పవిత్ర నమాజులు చదువుతూ, పవిత్ర ఖురాన్ చదువుతూ అల్లా పై తమ భక్తి చాటుకొన్నారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదులో పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో వంద లాదిమంది భక్తులతో కలిసి ప్రత్యేక నమాజు, ప్రార్ధనలు నిర్వహించారు. అంతేకాకుండా ఈరోజు నమాజ్ చదివేందుకు వచ్చిన భక్తులకు జామియా మసీదు కమిటీ సభ్యులు కాఫీ, లస్సి, కూల్ డ్రింక్, చల్లని త్రాగునీరు ఏర్పాటు చేశారు. అనంతరం జామియా మసీదు కమిటీ ప్రధాన సభ్యుడు షేక్ షామీర్ భాషను జామియా మసీదు పీఠాధిపతి రంజాన్ మాసంలో భక్తులకు ఇఫ్తార్ సమయంలో ప్రతిరోజు దగ్గరుండి ఇఫ్తారు ఏర్పాట్లు నిర్వహిస్తున్నందున ఆయన చేసే సేవలకు కాశ్మీర్ శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో గురువులు సయ్యద్ షా అసద్ పాషా ఖాద్రి వారి కుటుంబీకులు వందలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పోలీసులు కార్డెన్ సర్చ్



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలంలోని గండ్రాజులపల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున 5 గంటల నుంచి 8 గంటల వరకు ఎస్సై తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఎస్ఎస్బి బలగాలతో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సర్చ్‌లో భాగంగా పోలీసుల హడావుడితో ఉలిక్కిపడిన గ్రామస్తులు కార్డెన్ సర్చ్ అన్న విషయం తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు.గ్రామంలో అనుమానిత వ్యక్తుల ఇంటిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా గ్రామాలలో చిన్న చిన్న విషయాలకే మనస్పర్ధలు పెంచుకొని,గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని గ్రామాలలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనబడిన ఎటువంటి విషయాలైనా తమ దృష్టికి తీసుకురావాలని ఎస్సై తెలిపారు.

# కుక్కల దాడిలో 40 గొర్రెపిల్లలు మృతి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : కుక్కల దాడిలో 40 గొర్రెపిల్లలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సున్నపురాల పల్లెలో ఆదివారం చోటుచేసు కుంది. ఆదివారం మేకల యజమాని తలారి సుబ్బరాయుడు వివరాల మేరకు మా సొంత గ్రామం జమ్మలమడుగు మండలం దేవగుడి గ్రామం అన్నారు. మేము గొర్రెలను మేపు కుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. సున్నపురాళ్లపల్లె గ్రామంలో ప్రస్తుతం గొర్రెల దొడ్డిని ఏర్పాటు చేసి అక్కడ గొర్రెలను మేపుకుంటూ వున్నామని తెలిపారు. ఆదివారం ఉదయం పిల్లలను దొడ్డిలోనే ఉంచి గొర్రెలను కొండకు మేత కోసం తీసుకు వెళ్లామన్నారు. మొత్తం 70 పిల్లలు ఉండగా అందులో 40 పైన పిల్లలు కుక్కల దాడిలో చనిపోయాయని విలపించారు. వెంటనే సమాచారం పోలీసులకు, పంచాయితీ సెక్రెటరీ కి తెలియజేశామన్నారు. మా కుటుంబానికి ఇవే ఆధారమని, ప్రభుత్వం మా కష్టాన్ని గుర్తించి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.

# సంక్షేమాభివృద్ధి అందించాలన్నదే కూటమి లక్ష్యం

**టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి**



వేంపల్లె మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం, రాష్ట్ర ప్రజలకు సంక్షేమాభివృద్ధి అందించాలన్నదే కూటమి పార్టీల ఏకైక లక్ష్యమని టిడిపి మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గిడ్డంగివారిపల్లి, అశోక్ నగర్ గ్రామాల్లో కూటమి పార్టీల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు, వైకాపా ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో అవినీతి, అక్రమ, అరాచక వైకాపా ప్రభుత్వ పాలన కొనసాగిందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని, కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్టి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, ఉపాధ్యక్షుడు జగన్నాథ రెడ్డి, ఎస్పీ జయరామిరెడ్డి, ఎన్‌ఎస్ దర్బార్, రామగంగిరెడ్డి, వీం లింగేశ్వర రెడ్డి, ఆర్వీ రమేష్, తెలంగాణ వలి, డివి సుబ్బారెడ్డి, రెడ్డి కిషోర్, సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శివసాగర్ రెడ్డి, శంకర్, మహమ్మద్, డక్కారమేష్, వేమాకుమార్, మడక శ్రీను, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా తదితరులు పాల్గొన్నారు.

# షాజహాన్ బాషా విజయానికి బీసీలంతా ఏకం కావాలి

**నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య**



మదనపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని చీకిలబైలు పంచాయతీలో జయహో బిసి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఆదివారం జరిగిన ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ బిసిలకు వెన్నెముక తెలుగుదేశం పార్టీ అన్నారు. టిడిపి మాత్రమే బిసిలను రాజకీయ పదవులు ఇచ్చి వారిని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపిందన్నారు. కావున నెలరోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలో చేపట్టి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. అందుకోసం బిసిలకు రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పార్టీలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాను సైకిల్ గుర్తుకు, మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరన్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రాజకీయ చైతన్యం ప్రారంభమైందని, మేలో జరిగే శాసనసభ ఎన్నికల్లో షాజహాన్ బాషాకు బీసీలంతా అండగా నిలిచి అఖండ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. పరిపాలనపైన ప్రజల సమస్యలపైన సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తిగా షాజహాన్ బాషా ప్రజల వెన్నంటే ఉండి అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తారన్నారు. ముదిమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ బిసిలంటే బ్యాక్ వర్డ్ కాస్ట్ కాదని బ్యాక్ బోన్ కాస్ట్ అని ఎలుగెత్తి చాటిన పార్టీ టిడిపి అన్నారు. చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుంటేనే బీసీల భవిష్యత్తుకు, యువతకు ఉపాధి, మహిళలకు భద్రత నాణ్యమైన విద్యతోపాటు పారిశ్రామిక అభివృద్ధి రైతులకు గౌరవం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర, లక్షన్న, ముద్దిమడుగు రామ్మూర్తితో పాటు బిసి నాయకులు అంబటి చలపతి, నాగరాజ, గోపాల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి దేవర్లో టిడిపి ఎం.పి. అభ్యర్థి భూపేష్ రెడ్డి ప్రత్యేక పూజలు



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : నియోజవర్గ పరిధిలోని మైలవరం మండలం నార్జం పల్లె గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కడప పార్లమెంటు అభ్యర్థి భూమేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో ప్రతి నియోజకవర్గంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు కలిసి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా నన్ను అత్యధిక మెజార్టీ గెలిపించాలని అలాగే ఎన్డీఏ పార్టీ తరపున పోటీ చేస్తున్న మా బాబాయ్ ఆది నారాయణరెడ్డిని బిజెపి పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని ప్రతి ఒక్క కార్యకర్త, ప్రతి ఒక్క నాయకులు మా ఇద్దరినీ గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలిపారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మహేష్ యాదవ్, దస్తగిరెడ్డి, చిన్న సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, ఖాదర్ బాష, శ్రీనివాసులు రెడ్డి, చిన్న ఖాదరయ్య, దస్తగిరి, రాజు సత్యం, చంద్ర సుబ్బయ్య, నాగచైంపల్లి గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# తొలి అడుగుకు బ్రహ్మరథం

మొదటిపేజీ తరువాయి



సతీమణి వరలక్ష్మి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనీ ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి అభ్యర్థి విజయం కోసం ప్రచారం చేస్తున్నారు. ఎక్కడ చూసినా వారికి ప్రజలు బ్రహ్మరథము పడుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ్ నాయుడు, విశ్వేశ్వర నాయుడు, రాజుగుంట ఎంపీటీసీ నాగార్జున సర్పంచ్ నరసింహా, జనసేన నాయకుడు తాతంశెట్టి నాగేంద్ర, చిట్వేలు జనసేన నాయకుడు మాదాసు నరసింహా, బిజెపి మండల అధ్యక్షుడు బాబూజీ నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. కార్యక్రమాన్ని అత్యంతం స్థానిక ఎంపీటీసీ సర్పంచ్ పర్యవేక్షణలో జరగడం జరిగింది.

# రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: రైతురాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాలు మొదటి నుండి వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న ఉద్దేశంతో వ్యవసాయ, సాగునీటి రంగాలకు పెద్దపీట వేశారన్నారు. దురదృష్టవశాత్తు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం ఈ రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉందని శోచనీయమన్నారు. ఈ నేపథ్యంలో రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీలను ప్రకటించడం హర్షణీయమన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రూ.2 లక్షలు వ్యవసాయ వరకు రుణాలు మాఫీ, పంటనష్టం జరిగిన 30 రోజుల్లో రైతు ఖాతాల్లో పంటల బీమా డబ్బులు జమ చేయడం, దిగుమతి-ఎగుమతి విధానం అమలు, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ మినహాయింపు గ్యారంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. అందుకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని రైతు సోదరి, సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రమణ్యం, ధ్రువకుమార్ రెడ్డి, రామకృష్ణ, బాబు, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, శివ, వినయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో చిన్నారులచే అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: స్థానిక పులివెందులలోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాస్టర్ యువ కిషోర్, యువరాజా డ్యాన్సింగ్ స్కూల్, పులివెందుల వారి శిష్య బృందంచే కోలాటం, జానపద మరియు వెస్టన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. బుజ్జి బుజ్జి గణపయ్య బోజ్జ గణపయ్య(కోలాటం), బృందావనమాలి రారా మా ఇంటికి ఒకసారి(కోలాటం), నా అందం చూడు బావయ్యో(జానపదం), నరుడా ఓ నరుడా ఏమి కోరిక, పెళ్లికళ వచ్చేసిందే బాలా పల్లకిని తెచ్చేసిందే బాలా, ఓ. ఆకాశం అమ్మాయైతే నీలా ఉంటుందే నీలా ఉంటుందే, ఈ పేటకు నేనే మేస్త్రీ, పచ్చ పచ్చని పల్లె నీలవేణి(కోలాటం), ఆ కుర్చీని మడతపెట్టి, రఘుకుల తిలక రారా..(కోలాటం), తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ యువకిషోర్, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపి కూటమి విజయం రాష్ట్రానికి అభయం



తొండూరు, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని తేలూరు, తుమ్మలపల్లె, లింగాల మండలంలోని పెద్దకుడాల గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపి కూటమి విజయం రాష్ట్రానికి అవసరమని పులివెందుల టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి (బిటెక్ రవి ) అన్నారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి మ్యానిఫెస్టో పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన టీడీపి కూటమితోనే సాధ్యమన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ని, కడప టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి భుపేష్ రెడ్డిని గెలిపించుకోవాలి అన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమితోనే సాధ్యమన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తామన్నారు. జగన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రానున్న ఎన్నికలో ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసీపీకి బుద్ధి చెప్పాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల ఇన్‌చార్జిలు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి

### ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

### టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి





చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని ఆపార్టీ కడప ఎం పి అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు ఆదివారం మండ లంలోని ఊటుకూరులో బిజెపి,జనసేన పార్టీల నాయకులతో కలిసి వారు ఎన్ని కల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆ గ్రామం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ 2019 నుంచి రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఒక చేత్తో సంక్షేమం అనే చెబుతూనే మరో చేత్తో పన్నుల రూపంలో వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరిస్తోందని దుయ్యబట్టారు. వైకాపా పాలనలో ఎ.పి.ని అప్పుల ఊబిలోకి తీసుకోయారన్నారు. కాని టిడిపిని రాబోయే ఎన్నికల్లో అధికారంలో కి తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే జిల్లాకు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తి చేస్తా మని చెప్పారు. ఇందులో కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. మామా అల్లుడు ఆడుతున్న జగన్నాటకానికి తెరదించాలంటే ఎన్‌డిఏ కూటమి బలపరుస్తున్న తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనం తరం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ పుత్తా చైతన్యను గెలిచి టిడిపి అధికారంలోకి వస్తే నియోజకవర్గానికి, చింతకొమ్మదిన్నె మండలానికి ఏం అవసరమో అవన్నీ పరి ష్కరిస్తామని చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ, ప్రయివేటు భూములు అన్యాక్రాంతం అయ్యాయని చెప్పారు. దౌర్జన్యాలు చేసి భూములు కబ్జా చేసి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. వైసిపి నాయకులు లాక్కున్న భూములను తిరిగి హక్కు దారులకే ఇవ్వడం జరిగిందని చెప్పారు. చంద్రబాబు సిఎంగా ఉన్నసమయంలో 2014 నుంచి 2019 వరకు ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. దేశానికి ఒకే రాజధాని ఢిల్లీ అయితే ఏపికి మూడు రాజధానులు పెట్టడం విడ్డూరమన్నారు చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని చెప్పారు గతంలో టిడిపి ప్రవేశ పెట్టిన పథకాలను మళ్లీ కొనసా గిస్తామని తెలిపారు. పుత్తా నరసింహారెడ్డి,భూపేష్ రెడ్డి,పుత్తా చైతన్య రెడ్డి ల సమక్షంలో మహిళలు, యువకులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యశ్వంత్ రెడ్డి, సాయి నరసింహారెడ్డి, ఏటూరు రామచం ద్రారెడ్డి, మండల కన్వీనర్ క్రిష్ణా రెడ్డి, డాక్టర్ క్రిష్ణ కిశోర్ రెడ్డి, సుబ్బారెడ్డి, జ్ఞానా ర్జున్ రెడ్డి, గంధం మోహన్ బాబు, కొప్పర్తి శ్రీనివాసులు, మహేష్, అడ్వకేట గో సుల శ్రీనివాసులురెడ్డి, గోసుల రాజగోపాల్ రెడ్డి,నాగ సుబ్బా రెడ్డి, ఊటుకూరు గుత్తి రెడ్డి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్ మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి లను భారీ మెజారిటీ తో గెలిపించాలని మున్సిపల్ ఇంచార్జీ వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక పెద్ద కొండప్ప కాలనీ సచివాలయం పరిధిలోని ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గురించి తెలియజేసి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వైయస్ అవినాష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించడం కోసం ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించాలని ఓటర్లను అభ్యర్థించారు. నవరత్నాలు రూపొందించి, అధి కారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోను ఒక భగవద్గీతగా భావించి వాటి అమ లుకు ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వెనకడుగు వేయకుండా వాట ని అమలు చేయడం జరిగిందని, అదేవిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలుతో పాటు అభివృద్ధిని సమపాలనలో నడిపిస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందన్నారు. మరోసారి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా పార్టీకి తమ విలువైన ఓటును వేసి జగన్మోహన్ రెడ్డిని అవినాష్ రెడ్డిని ఆశీర్వదించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జె సి ఎస్ కన్వీనర్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ , జేసీఎస్ చంద్రమౌళి, కౌన్సిలర్ కోడి రమణ,యువనాయకులు ప్రదీప్ కుమార్ రెడ్డి, కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి, వైకాపా నాయకులు కొంగనపల్లి మురళి కుమార్,పసుపులేటి రవి,ఇరికిరెడ్డి వీరారెడ్డి, బోగేటి డేనియల్, పద్మనాభ రెడ్డి, కౌన్సిలర్ భార్గవి, సంపత్, సిద్దయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు వైసీపీకి భారీ షాక్

### వైసీపీ నుండి టీడీపీలోకి బలమైన వర్గం



ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్:స్థానిక కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని వివేకా నంద కాలనీలో వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా చేరికలు జరిగాయి.స్థానిక ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని వివేకానంద కాలనిలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సమక్షంలో వైసీపీ నాయకుడు బత్తల సుమంత్‌తో పాటు 100 కుటుంబాలు ఆదివారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ వివేకానంద కాలనీకి ఎటువంటి వసతులు లేనపటినుండి శ్రమించి, అభివృద్ధి చేశాం అన్నారు. కాలువలు,రోడ్లు పూర్తి చేశామన్నారు., మంచి నీటి సమస్య లు లేకుండా చేశామన్నారు.. మే 13న ఓటు అనే ఆయుధాలతో టీడీపీ సైకిల్ గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డికి, కడప ఎంపీ అభ్య ర్థిగా భూపేష్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడిపించే చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా చేసుకోవాలన్నారు.. ప్రొద్దుటూరులో నంద్యాల వరదరాజులరెడ్డి చేసిన అభి వృద్ధి తప్ప ,ఈ ప్రభుత్వంలో చేసింది ఏమీ లేదన్నారు.సుమంత్ కు అన్ని విష యాల్లో పార్టీ అన్ని అండగా ఉంటుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల అదవిధిట్ లో ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి కోటి 30 లక్షల మాత్రమే చూపించారని, ఇప్పుడు ఆయన ఆస్తి వేల కోట్లు ఎలా వచ్చిందన్నారు. ప్రొద్దుటూరు నియోజ కవర్గ పరిధిలోని మునిసిపాలిటీ, అన్ని పంచాయతీ సర్పంచులను తన గుప్పెట్లో పెట్టుకుని, ఆర్‌బికే ట్యాక్స్‌తో పాలన సాగిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకి ల్ గుర్తుపై మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కొండారెడ్డి, టిడిపి నాయకుడు ముక్తియార్, 5వ వార్డ్ కౌన్సి లర్ మురళీధర్ రెడ్డి, 19 వార్డ్ కౌన్సిలర్ మునీర్, బిసి నాయకుడు చల్లా రాజగో పాల్ యాదవ్, ఈ.వి.సుధాకర్ రెడ్డి, చౌటపల్లి లక్ష్మీరెడ్డిలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా లో అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై నిఘా

### కడప డిఎస్ పిఎండి షరీఫ్



కడప క్రైం, మేజర్‌న్యూస్: సోషల్ మీడియా లో అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతిభద్ర తలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం కడప డి.ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య విద్వేషాలు రగిల్చే విధంగా సోషల్ మీడియా వేదికగా పరస్పర విమర్శలు, రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టు లు పెట్టే వారిపై సైబర్ సెల్ సోషల్ మీడియా విభాగం నిఘా ఉంచామని, సదరు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. అవాస్తవ ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని డి.ఎస్.పి సూచిం చారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి లేదా ఫార్వర్డ్ చేసే వారిపై నిఘా ఉంచామని, నిజానిజాలు తెలుసు కోకుండా సోషల్ మీడియా లో పోస్ట్ చేసే వారిపై, షేర్ చేసే వారిపై, సంబంధిత గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటా మని కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారులు నిరంత రం అందుబాటులో ఉంటారని, వారి దృష్టి కి తీసుకువచ్చి సమస్యలు, సమాచారం పై అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ శాఖకు సహకరించి సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పాటు అందించాలని కోరారు.

## సిద్ధవటం మండలంలో వైసీపీకి ఎదురీత

### వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేరికలు



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం, జ్యోతి, గొల్లపల్లి, వంత టిపల్లి గ్రామాల నుండి వైకాపా పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగ వాసి బాలసుబ్రమణ్యం సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ కోసం 2009 నుండి పార్టీ కోసం కష్టపడ్డ గుర్తింపు లేదని వైకాపా ప్రభుత్వం లో అభివృద్ధి లేదని రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని, పార్టీ కృషి కోసం నాకు ఏ బాధ్యత అప్పగించిన స్వీకరిస్తానని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి, నియోజకవర్గ యువ నాయ కులు రాజానాయుడు, రాష్ట్ర వాణిజ్య కార్య నిర్వహణ కార్యదర్శి సుబ్బరా యుడు పాల్గొన్నారు.

## టిడిపి నేతలతో బత్యాల సమావేశం



నందలూరు, మేజర్‌న్యూస్ : ఆదివారం నందలూరు మండలంలోని మండల టిడిపి కార్యాలయం నందు టిడిపి నేతలతో మాజీ ఎమ్మెల్సీ, తెలు గుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ బత్యాల చంగల్ రాయుడు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పాల్గొన్న మండల టిడిపి నేతలతో భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు.అలాగే అధిష్టానం నుం డి వచ్చిన సమాచారాన్ని కూడా వారితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అదృష్టం మేరకే ముందుకు వెళ్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత గౌరవం అందేలా, వైసీపీని ఓడించేలా తన చర్యలు ఉంటాయని ఆయన తెలియజేశారు.

## ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని తిప్పికొట్టాలి

### ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి



రాజంపేట, మేజర్‌న్యూస్ :ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని తిప్పి కొట్టి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు, ఖదిజ్ఞాసి యోధ వంశీ చౌడవరం, ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు పందికాళ్ళ జయరాం అన్నారు. జై భారత్ జస్ట్ ఓట్ ఆంధ్రప్రదేశ్ క్యాంపెయిన్ కమిటీ 2024 కార్యక్రమాన్ని ఆదివారం రాజంపేట పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లిలోని హరిత హోటల్ నందు జై భారత్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వంశీ చౌడవరం, జయరాం మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఎన్నికలే అతి పెద్ద పండుగని అన్నారు. అనంతరం ఖదిజ్ఞాసి రమణ మాట్లాడుతూ స్వేచ్ఛా స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగినప్పుడే దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగానికి ప్రతిఫలమని స్పష్టం చేశారు. ఓటుకో, మద్యానికో ఓటు హక్కును అమ్ముకోవడం వల్ల ప్రశ్నించే హక్కును కోల్పోతున్నారని పేర్కొన్నారు. జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు పందికాళ్ల జయరాం మాట్లాడుతూ నిజాయితీగా ఉన్నపుడే హక్కులు సాధించుకోగలమని తెలిపారు. ఎన్నికల్లో ప్రలోభాల పర్వమే కీలకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జైభారత్ జస్ట్ ఓట్ అన్నమయ్య జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ ఎన్ యల్లయ్య మాట్లాడుతూ పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలను డబ్బు, కులాలే శాసిస్తున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జస్ట్ ఓట్ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ పి.చంగల్రాయుడు, ఖదిజ్ఞాసి కట్టా శ్రీనివాసులు, ఏస్ సి పోరాటవేదిక సభ్యులు లింగం జయరాం, మన్యం రమణ, ఇరువూరి శ్రీను, లక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట సెగ్మెంట్లో మైనారిటీలు ఎటువైపు?

### బిజెపి, టిడిపి, వైకాపా పోటీపోటీగా ప్రచారాలు..!

పీలేరు, మేజర్‌న్యూస్ : రాజంపేట సెగ్మెంట్లో బిజెపి ఎంపీ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఎన్నికల బరిలో ఉన్నారు. రాష్ట్రంలో బిజెపి కు కేటాయించిన 8 సీట్లలో రాజంపేటకు బిజెపి అధిష్టానం కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపిక చేసింది. ఆయన గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ఇక పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వైకాపా పార్టీ నుంచి ఇప్పటికే గత రెండు పర్యాయాలు ఎంపీగా గెలుపొంది అందరికీ మన్ననలు పొందారు. ఇతనిపై పోటీ చేసిన పురందేశ్వరి, డీకే సత్యప్రభలు ఓటమి పొందారు. అయితే అప్పట్లో మైనారిటీలు వారి తోచిన వారికి ఓట్లు వేసుకున్నారు. కులాల కుంపట్లు లేవు. ప్రస్తుతం బిజెపి ఈ ప్రాంతంలో అడుగుపెట్టడంతో మైనారిటీలందరూ ఏ పార్టీకి ఓట్లు వేస్తారా లేదా అనే సందిగ్ధంలో నాయకులు ఉన్నారు. మూడు పార్టీలు కూటమిగా ఏర్పడిన తర్వాత బిజెపి అభ్యర్థికి కమలం, వైయస్సార్సీపి అభ్యర్థికి ఫ్యాన్ గుర్తు, జనసేన అభ్యర్థికి గాజు గ్లాసు తో ఓట్లు వేయాల్సి ఉంది. మైనార్టీ ఓట్లను రాబట్టడానికి ప్రస్తుతం కిరణ్ కుమార్ రెడ్డి బహిరంగ సమావేశాలలో తాను చేసిన అభివృద్ధి వదిలేసి బిజెపి మైనార్టీలకు వ్యతిరేకం కాదని గతంలో బిజెపి ప్రభుత్వం ఏపీజే అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా చేసిందని రామ మందిరం పక్కనే బాబ్రీ మసీద్ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించారని. తన ప్రసంగంలో పేర్కొంటున్నారు బీజేపీ పైమైనార్టీలకు కొంత వ్యతిరేకత ఉందన్న విషయం అందరికీ తెలుసు దీనిపై వైసీపీ నాయకులు తమ ప్రచారంలో భాగంగా వాడుకుంటున్నారు. రాజంపేట సెగ్మెంట్లో రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, పీలేరు, మదనపల్లి తంబళ్లపల్లి పుంగనూరు నియోజకవర్గాలు ఉన్నాయి. రాజంపేట నియోజకవర్గంలో రాజంపేట నందలూరు వీరబల్లి, రైల్వే కోడూర్ నియోజకవర్గంలో కోడూరు చిట్వేలి, పుల్లంపేట, రాయచోటి నియోజకవర్గం లో రాయచోటి, చిన్నమండెం, గాలివీడు, పీలేరు నియోజకవర్గంలో పీలేరు, గుర్రంకొండ కలకడ, మదనపల్లి నియోజకవర్గంలో మదనపల్లి నిమ్మలపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గంలో తంబళ్లపల్లి, ములకలచెరువు పెద్దమండ్యం పుంగనూరు నియోజకవర్గంలో పుంగనూరు సోమల సదుం కల్లూరు రొంపిచర్ల పంచాయతీలలో మైనార్టీలు ఎక్కువగా ఉన్నారు. వచ్చే నెల 13వ తేదీన ఎన్నికలు ఉన్నాయి. ఈ మధ్యకాలంలో నాయకులు నాయకుల ప్రసంగాలు, ప్రచారాలు చేతులు మార్పిడి జరగనున్నాయి అప్పట్లో మైనార్టీల మనసు మారిన మారవచ్చు బిజెపికి ఓట్లు వేయవచ్చు అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## తెలుగు సంవత్సరాది 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



కడప టౌన్, మేజర్‌న్యూస్: తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ కార్యవర్గ సభ్యులు ఆదివారం ఎర్రముక్కపల్లె నందు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయము నందు తెలుగు సంవత్సరాది రాష్ట్ర క్యాలెండర్‌ను, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కళ్యా సుధాకర్ మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది రాష్ట్ర క్యాలెండర్ తీసుకురావడం రాష్ట్ర కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఉగాది నెలలో తెలుగు సంవత్సరాది క్యాలెండర్ ఆవిష్కరించడం. మంచి శుభ పరిణామన్నారు. తెలుగు సంవత్సరంలో అందరు సిరిసంపదలతో సుఖసంతోషాలతో గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన పల్లా నరసింహారావు, కోశాధికారి టేకూరి సుదర్శన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, కార్యనిర్వ కార్యదర్శి పల్లా మురళీ కృష్ణయ్య, గౌరవాధ్యక్షులు పల్లా బాలచౌడన్న, బొలిశెట్టి వెంకటస్వామి, దొండ్ల వెంకటరమణ, గోవిందు ఎద్దుల కొండయ్య, బొమ్మల వెంకటయ్య, కొరకూటి వెంకటసుబ్బన్న, వెలిగండ్ల వెంకట సుబ్బరాయుడు, బొమ్మిశెట్టి రవి శంకర్, ఉపాధ్యక్షులు చౌడం సూర్యనారాయణ, గంజికుంట తిరుమల దాసు, బొలిశెట్టి వెంకటసుబ్బయ్య, కొరముట్ల సుబ్బరాయుడు, కార్యవర్గ సభ్యులు టేకూరి పుష్పాంగద, కొరకూటి గోవిందు, ముప్పూరి గోపాల్, ముప్పూరి కొండయ్య,రెబ్బ హరిబాబు, కలికిరి వెంకటరమణ, కడప నగర శాఖ కార్యవర్గ సభ్యులు, శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో బత్యాల సుడిగాలి పర్యటన



ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్: ఒంటిమిట్ట మండలంలో భత్యాల ఆదివారం నాడు సుడిగాలి పర్యటన చేశారు. ఒంటిమిట్ట మండలం చిన్నకొత్తపల్లి బీసీ కాలనీ నివాసి టిడిపి నేత తమ్మిసెట్టి శ్రీకాంత్ శ్రీ గంగమ్మ తల్లికి ముక్కుబడి తీర్చుకుని ప్రత్యేక విందు ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బత్యాల చంగల్ రాయుడుని ఆహ్వానించగా వారి ఆహ్వానం మేరకు విచ్చే ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు.అనంతరం మండలంలోని పలువురు టీడీపీ నేతలతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. అలాగే అధిష్టానం నుండి వచ్చిన సమాచారాన్ని కూడా కార్యకర్తలతో పంచుకున్నారు. అక్కడికి వచ్చిన గ్రామస్తులు సమస్యలను కూడా అడిగే తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ప్రత్యేక పూజలు



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : పట్టణంలోని బలిజ వీధిలో వెలసి ఉన్న శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానంలో టీడీపీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ఆరవ శ్రీధర్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టిడిపి బిజెపి జనసేన నాయకులతో కలిసి అమ్మవారి సేవలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్ మాట్లాడుతూ నన్ను ఆదరించండి ఇక్కడే వుండి మీకోసం పనిచేస్తా , మీకు అండగా ఉంటానని తెలియజేసారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిత్యం మీకు అందుబాటులో వుండి కోడూరు నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన , బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## ప్రభుత్వ ఆదేశాలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఒంటిపూట బడులు నిర్వహించకుండా రెండు పూటలు బడులు నిర్వహిస్తున్నారని అలాగే ప్రవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను అడ్మిషన్ పేరుతో వేధిస్తున్నారని అలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులను అడ్మిషన్ పేరుతో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయిస్తున్నారని అలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా నందిగామలో ప్రైవేట్ స్కూల్ టీచర్లను కాన్వాస్‌కు పంపడం వలన ఎండ వేడి తట్టుకోలేక వడదెబ్బ తగిలి కళ్ళు తిరిగి అక్కడికక్కడే చనిపోవడం జరిగిందన్నారు. దానికి బాధ్యత ఎవరు ఊహిస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పటికైనా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం గుర్తించి ఉపాధ్యాయులను కాన్వాస్ పంపవద్దని అలా పంపితే ప్రత్యక్ష ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు స్పందించి అలాంటి పాఠశాల యాజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ అనుమతులు పాటించుకున్నటువంటి పాఠశాలలపై స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని వారు కోరారు లేనిపక్షంలో విద్యాశాఖ అధికారుల పైన జిల్లా కలెక్టర్ పిర్యాదు చేస్తామని వారు తెలియజేశారు సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్, షరీఫ్, గంగనపల్లి నాగార్జున, ఉపాధ్యక్షులు ఇమ్మానియేల్ ట్రెజరర్ సురేంద్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 15 వేల ఆపరేషన్లు చేయడం గొప్ప కార్యక్రమం

### తిరుపతి ఎస్.వి.మెడికల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బలరామరాజు



రాయచోటి టౌన్,మేజర్ న్యూస్ : ఒకప్పటి ఉమ్మడి కడప జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం,ప్రస్తుత అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామపంచాయతీలో పేద ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా 15 వేల ఆపరేషన్లను దిగ్విజయంగా పూర్తి చేయడం గొప్ప పుణ్య కార్యక్రమం అని తిరుపతి ఎస్.వి.మెడికల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్,ప్రముఖ వైద్యులు బలరామరాజు అన్నారు.ది రాచవీడు లయన్స్ ఇమ్యూ నిటీ సర్వీస్ ట్రస్ట్ వారి దివంగత మాజీ ఎంపీ లయన్ వైయస్ వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో 2009 సంవత్సరంలో ప్రారంభమైన లయన్స్ కంటి ఆసుపత్రి గడచిన 15 సంవత్సరాలుగా పేదలకు ఆపరేషన్లు చేపడుతూ దిగ్విజయంగా 15 ఆపరేషన్ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ వైవిఆర్ స్వరూప గుప్త ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కంటి ఆసుపత్రి ద్వారా 15 వేల ఆపరేషన్లు పూర్తి చేసేందుకు సహకరించిన స్థలదాతలు,దాతలు,లయన్స్ సభ్యులు,కంటి వైద్యులు,ఆసుపత్రి సిబ్బందిని శాలువాలు,పూలమాలతో ఘనంగా సత్కరించారు భవిష్యత్తులో కంటి ఆసుపత్రి అభివృద్ధితో పాటు ఆపరేషన్ల విజయవంతానికి అవసరమైన తమ వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.అనంతరం కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవీలు 9 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వశిష్ట డిగ్రీ కళాశాల 24వ వార్షికోత్సవం




రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు పట్టణంలోని వశిష్ట డిగ్రీ కళాశాల 24వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ నారాయణ వర్మ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యోగి వేమన యూని వర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు పట్టణంలో వశిష్ట డిగ్రీ కళాశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని విద్యలోనూ క్రమశిక్షణలోనూ కళాశాలకు చక్కటి పేరు ప్రఖ్యా తలు ఉన్నాయని అన్నారు. రైల్వే కోడూరు పట్టణంలో ఫలితాలలో నేటిగా ఈ కళాశాల చక్కటి పేరు ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కృష్ణారెడ్డిని కళాశాల యాజమాన్యం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో నారాయణ వర్మ, ప్రభాకర్, శ్రీను, శ్రీరాములు, సురేష్, కోటి, రేవతి, నాగమణి, మహేశ్వరి, శ్రీను, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..

## తాగునీటి కొరతను తీర్చిన సర్పంచ్




పీలేరు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన పీలేరు పట్టణంలో సర్పంచ్ జీనత్ షఫీ త్రాగునీటి కొరతను తీర్చారు. గత సంవత్సరం వర్షాలు సరిగా పడనందున నీటిమట్టం గణనీయంగా తగ్గాయి. పట్టణంలో 15 ఆరో ప్లాంట్లు ఉన్నాయి. అవి ఉదయం పూట అవి రెండు గంటలు మాత్రమే చేస్తా యి. మిగతా అవసరాలకు నీరు చాలడం లేదు కొత్తపల్లి రోడ్డు లోని నిర్మించిన ఊట చెరువు నీటిని శుద్ధిచేసి కొన్ని వీధులకు సరఫరా చేస్తున్నారు పట్టణం లోని పడమట భాగంలో పది రోజులకు ఒకసారి నీటి సరఫరా అవుతున్నది. ఈ విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ యుద్ధ ప్రాతిపదికపై నెలరోజుల కాల వ్యవధిలో 8 బోర్లను వేసి నీటిని సరఫరా చేస్తున్నారు. ఒప్పందం మేరకు జీన త్ షఫీ సర్పంచ్‌గా బాధితులు చేపట్టి ఐదు నెలలు అయినది తన తోటి సిబ్బం దితో వీధులలో తిరిగి సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు మురికినేటి కాలువలను శుభ్రం చేస్తున్నారు. ఇండ్లలోని చెత్తను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా ఆరోగ్యం దృష్ట్యా 40 ఇనుప డస్ట్ బిన్లను ఉంచి ఇండ్లవాసులు అందులో చెత్తను వేస్తున్నారు. కార్యాలయంలో ప్రతిదినం పంచాయతీ కార్యాలయంలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు. ప్రతి వీధిలోను విద్యుత్ దీపాలను వెలిగేలా చూస్తున్నారు.

## దివ్యాంగులకు దుస్తులు వితరణ



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పట్టణం ఆంధ్ర కేసరి రోడ్డులో నూరే హమ్జా మజీద్‌లో మన ప్రజా సేవ సమితి ఆధ్వర్యంలో ఆల్ఆఫ్‌యు దివ్యాం గుల, వృద్ధుల సొసైటీ. అధ్యక్షులు అఫ్జల్. అబ్దుల్ రషీద్‌లను మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి.అయూబ్ ఖాన్. శాంతినికేతన్ స్కూల్ కర స్పాండెంట్ షఫీ అహ్మద్, నూర్ భాషా సంఘం నాయకులు.కల్లూరు రఫిక్, అల్యూమినియం దస్తగిరి చేతుల మీదుగా దివ్యాంగులకు దుస్తులు అందిం చేశారు. అల్యూమినియం దస్తగిరి వెంటనే స్పందిస్తూ ఆల్ ఆఫ్ యు దివ్యాం గుల సొసైటీకి రూ.5వేలు నగదు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హమ్జా మజీద్ ముతవల్లి. మహబూబ్ పీరా. ఆర్టీసీ పుల్లయ్య. మేస్త్రి సుబ్బ రాయుడు. పిఎస్ అహ్మద్ బాష. కొమ్మది మౌలాలి. హుస్సేన్ వలి. యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సుగవాసికే తమ సంపూర్ణ మద్దతు
## యల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదే శాలే తనకు శిరోధార్యం అని రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు తెలిపారు. యల్లటూరు సోదరుల ఆధ్వర్యంలో ఆదివారం తోట కల్యాణమంటపంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, యల్లటూరు అభిమానులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో శ్రీనివాసరాజు మాట్లాడుతూ జనసేన టికెట్ తనకు దక్కకపోయినప్పటికీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పొత్తు ధర్మాన్ని పాటించి ఉమ్మడి అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. రాజంపేట ను అన్ని విధాల మోసం చేసి అభివృద్ధిని అడ్డుకున్న వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. తనకు ఇప్పటివరకు సహాయ సహకారాలు అందించిన జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మున్ముందు కూడా నిరంతరం అందుబాటులో ఉంటూ తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. భవిష్యత్తులో తనకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని అధిష్టానం నుండి కూడా మద్దతు లభించిందని, అభిమానులు నిరాశకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. గాడి తప్పిన సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రస్తుతం మనపై ఉందని, ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను తరిమికొట్టి సుగవాసి సుబ్రహ్మణ్యం ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం ను శ్రీనివాసరాజు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సుదవాసి మాట్లాడుతూ రాజంపేట నుండి వైద్య కళాశాల జిల్లా కేంద్రం తరలిపోయిందన్న చింతను దూరం చేసి నియోజకవర్గాన్ని అన్ని విధాల తాను అభివృద్ధి పథంలోకి తీసుకు వస్తానని తెలిపారు. అన్నమయ్య డ్యాం ను పునరుద్ధరించి రైతాంగాన్ని ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. యల్లటూరు శ్రీనివాసరాజు వంటి విద్యావంతులు రాజకీయ ప్రవేశం చేయడం శుభ పరిణామమని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జనసేన కార్యకర్తలు అందరికీ భరోసాగా నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ మండలాధ్యక్షులు గన్నే సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమౌళి, రాము యాదవ్, బాలాజీ నాయుడు, జనసేన నాయకులు నందలూరు మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, కోలాటం హరికృష్ణ, అబ్బిగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపిలో భారీగా చేరిన నిమ్మనపల్లె యువత

### సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : నిమ్మనపల్లె మండలానికి చెందిన సుమారు 300 మంది తెలుగు యువత వైఎస్ఆర్సిపిలో చేరారు.ఆదివారం పట్టణంలోని స్థానిక కాలనీ గేట్ వైకాపా కార్యాలయంలో నిస్సార్ అహ్మద్ సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఇందులో భాగంగా వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతమైన పాలన పట్ల యువత ఆకర్షితులవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన సంక్షేమ పాలనతో అన్నివర్గాలకు న్యాయం చేశారన్నారు.అనంతరం వైకాపా రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాల ప్రవేశ పెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.ఆయన పైన నమ్మ కంతోనే ఇంతమంది పార్టీలో చేరుతున్నారన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో పెద్దఎత్తున వైకాపాలో చేరికలు జరుగుతుండడం పార్టీ విజయానికి సంకేత మన్నారు.కష్టపడి పనిచేసే వారికి వైసీపీలో సముచిత స్థానం లభిస్తుంద న్నారు.ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి,హేమంత్ మరియు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి నియోజకవర్గం ఒక అభివృద్ధి కేంద్రం కావాలి

### జెబీఎన్‌పి నేత దాసరి రవిశంకర్



కడపసిటి, మేజర్‌న్యూస్: ప్రతి నియోజకవర్గం ఒక అభివృద్ధి కేంద్రం కావాలని జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భా గంగా నియోజక వర్గంలోని వేంపల్లి పట్టణంలోని గాంధీ బజార్, శ్రీరాం నగర్, చింతల మడుగు పల్లె ప్రాంతాల్లోనే కాకుండా పులివెందుల రోడు నం దున్న చైతన్య స్కూల్ ప్రాంతాల్లో పర్యటిం చి మేనిఫెస్టో లో పథకాల ను ప్రజ లకు వివరించారు ప్రతి పంచాయతీ కి సంవత్సరానికి 1 కోటి రూపాయల గ్రాంట్, ప్రతి ఒక్కరికీ 10 లక్షల జీవిత బీమా, ప్రతి ఇంటికి సబ్సిడీ పై సోలా ర్ విద్యుత్, ప్రతి సంవత్సరం నియోజకవర్గ అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయింపు, సొంత ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక, సిమెంట్,కంకర ఇవ్వడం జరిగిందని చెప్పారు. విద్యార్థులు, వృద్ధులకు గర్భిణీలకు, దివ్యాం గులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందని చెప్పా రు. ప్రతి మండలానికి 2 కోట్లతో లైబ్రరీ, కంప్యూటర్ కోర్సుల ఏర్పాటు చేయ డం జరిగుతుందన్నారు. విభజన హామీల సాధన ప్రత్యేక హోదా ఆంధ్ర ప్రదేశ్ హక్కు అనే నినాదాన్ని ఈ ప్రాంత ప్రజలకు తెలియ జేసి తమ పార్టీ టార్చి లైట్ గుర్తు పై వేసి జై భారత్ నేషనల్ పార్టీని గెలిపించాలని దాసరి రవిశంకర్ కోరారు.

## పురాతన చర్చిని సందర్శించిన జెడ్పిటిసి



కలసపాడు, మేజర్‌న్యూస్ కలస పాడు మండల కేంద్రమైన కలసపా డులో సగిలేరు నది ఒడ్డున ఉన్న 137 సంవత్సరాల చారిత్రాత్మకమైన పరిశు ద్ధ. పేతురుబీ పరిశుద్ధ.పౌలు(ఎస్ పిజి) సిఎస్ఐ పట్టణ దేవాలయంను చాపా డు మండల జెడ్పిటిసి జేస్తాది.రాజి శాంతరాజ్, సంగటి.దావీదు (బి.కోడూ రు) ముత్యాల. ప్రసాద్ (పోరుమా మిళ్ళ) మానవ హక్కుల సంఘం జనరల్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూరతోటి విజయ్ కుమార్ తదితరులు చర్చిని సందర్శించారు. రాజిశాంతరాజు వారి కుటుంబానికి దేవుడు చేసిన మేలుకు కృతజ్ఞతగా మొక్కుబడి చెల్లించి ఆదివారం చర్చికి వచ్చిన భక్తులందరికీ భోజ నాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్.సంజయ్ మధు, రెవ రెండ్ ఆశిష్ గాబ్రియల్, బేబీ సరోజ, రవి క్రీస్తుదారి కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు కారు.జె.ప్రవీణ్ కుమార్ (చిన్ను), బత్తుల.డేవిడ్ తదితరులు పాల్గొ న్నారు. అనంతరం జడ్పిటిసిలను, తదితరులను సన్మానించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి : డీఎస్పీ



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని పెద్దపల్లి గ్రామ పంచాయతీ భాకరాపేట జిల్లా పరి షత్ హై స్కూల్‌లో గ్రామస్తులతో కడప డిఎస్పి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐకమత్యంతో, ఎలాంటి వివాదా స్పదమైన సంఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలింగ్ బూతులు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన ఆయన హెచ్చరించారు. పోలీసు వ్యవస్థ పార్టీలకు అతీతంగా పనిచేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం రాజు. సిద్ధవటం మండల ఎస్సై పెద్ద ఓబన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**స్పీడ్ బ్రేకర్లు వేయాలని గ్రామస్తులు వినతి పత్రం**

కడప చెన్నై రహదారిలో అతి వేగంగా వాహనాలు వెళుతున్నాయని ఎటువంటి సంఘటనలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామ స్తులు కడప డిఎస్పికి వినతిపత్రం ఇచ్చారు.

## జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలంలోని గానుగ పెంట గ్రామంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్సి డిసి గోవిందరెడ్డి ,బద్వేల్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్తబిరమణా రెడ్డి, పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి , ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించామని, అలాగే గ్రామాల్లోనే గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటుచేసి నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందించామని తెలిపారు.మహిళా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత ద్వారా అక్కా చెల్లెమ్మలకు వారి ఖాతాల్లో డబ్బు జమ చేశామని తెలిపారు. నాడు- నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. మీకు, మీ కుటుంబానికి ఎవరు న్యాయం చేశారో గుర్తించి వారికే ఓటు వేయాలని, ప్రతిపక్షాల మాటలు విని ప్రజలు మోసపోకూ డదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజశేఖర్ , సొసైటీ చైర్మన్ వెంగల్ రెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, కృష్ణారెడ్డి, మాబు, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రధాత సి.ఎం. జగన్

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



చిన్నమండెం మేజర్‌న్యూస్ : చిన్నమండెం మండ లంలోని కొత్తపల్లె మల్లూరు గ్రామపంచాయతీలో ఆది వారం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మండల ఇన్‌చార్జి దేవనా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో రెండు గ్రామపంచాయతీలో 22 పల్లె లు ఎండను సైతం లెక్కచేయకుండా తమ కార్యకర్తల మధ్య ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు మల్లూరు తిమ్మారెడ్డి గారి పల్లె కొత్తపేట గంగిరెడ్డి గారి పల్లె ఏవో గడ్డ హరిజనవాడ, తొట్టిగడ హరిజనవాడ, కొత్తపల్లి బంగారు వాండ్లపల్లె, శ్రీరామ్ నగర్ కాలనీ, శ్రీనివాసపురం. గరుగుపల్లె, పాత కొట్టం వాండ్లపల్లి, చెరువు ముందర కురవపల్లి, దీన్నెమీద పల్లె, బండ కాడ కురవపల్లె రోడ్డు కురవపల్లి తదితరపల్లెల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో దేవనారాయణరెడ్డి తోపాటు సర్పంచులు లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీ శ్యామ్ చంద్ర, కొత్తపల్లె మల్లూరు రెండు గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

## కుల మేరీ, సుధాకర్‌ల ఆధ్వర్యంలో వైసిపి ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక గోపవరం పంచాయతీ పరిధిలోని యానాది కాలనీ (ఉప్పాగు)లో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోకుల మేరీ,వైసిపి నాయకులు గోకుల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి కుమారుడు రాచమల్లు రాఘవేంద్రా రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి గడపకు వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి లబ్ధి గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెసు పార్టీకి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. జగన్ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని భావిస్తేనే తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నుంచి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ దేవి ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ మోషే, వైసిపి నాయకులు కొండయ్య, ఓబయ్య, భూసం రవీంద్రనాథ్, మరియు స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమలం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి బొజ్జ రోషన్న



కాశి నాయన మేజర్‌న్యూస్: కోడిగుడ్లపాడు పంచాయతీ , కోడిగుడ్ల పాడు, ఆనం వారి పల్లె గ్రామంలో ఇంటింటి ప్రచారం బద్వేలు నియోజకవర్గ కాశీనాయన మండలం కోడిగుడ్లపాడు పంచాయతీ లో ,ఇంటింటి ప్రచారంలో భాగంగా కాశి నాయన మండలంలోని "కోడిగుడ్లపాడు మరియు ఆనం వారి పల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ%ఆ% బిజెపి పార్టీ %ఆ% జనసేన పార్టీలు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోను అందులో ప్రవేశపెట్టిన కీలకమైన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ......రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా కమలం గుర్తుకు ఓటేసి బద్వేలు నియోజకవర్గ ఉమ్మడి బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్ను గెలిపించమని 'బొజ్జ రోషన్న కోరారు. ఈ కార్యక్రమంలో కాశినాయన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాజారెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు మురుకుటి గురువి రెడ్డి,కాశి నాయన మండల తెలుగు యువత అధ్యక్షులు పంగా రవీంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ విజయకుమార్ రెడ్డి, జనసేన కాశినాయన మండల అధ్యక్షులు ఖలీల్, నర్సిరెడ్డి, పిచ్చిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, కొండా దుగ్గిరెడ్డి, నాగిరెడ్డి, చిన్నపరెడ్డి, కర్నాటి పాలగురు రెడ్డి, లక్ష్మీరెడ్డి, పెద్ద గురువు రెడ్డి, బొబ్బినేని రోహిత్ కుమార్ రెడ్డి, లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, దిన్నెపు కృష్ణారెడ్డి, పోల్ రెడ్డి, గుర్రాల నారాయణరెడ్డి, శ్రీకాంత్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి,గుర్రాల రాజారెడ్డి, భార్గవ్ రెడ్డి,రామచంద్ర నాయుడు, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,బిజీ వేముల నారాయణరెడ్డి ,కిట్టయ్య యాదవ్, గుర్రాల చిన్న గురువిరెడ్డి, శీలం పెద్ద బాల్రెడ్డి, కర్నాటి రామచంద్రారెడ్డి, దొల్లు నారాయణ,కావూరి గురయ్యా, రామసుబ్బారెడ్డి, జయరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి ,గురువిరెడ్డి, అక్కి రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, బి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఓబయ్య, వెన్నపూస పెద్దపురుగు రెడ్డి, అడవి రాముడు, కుమారి శ్రీనివాస్ , గుర్రాల బాలంక రెడ్డి, వెంకటసుబ్బయ్య,నారాయణ,జీ శ్రీను,సోమిరెడ్డి,బాలయ్య, మాధవ్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రౌడీ రాజకీయాలు మానుకోవాలి

పెండ్లిమర్రి మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌడీ రాజకీ యాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఓబులేసులో అన్నారు. ఆదివారం పెండ్లిమర్రి మండలంనంది మండలం గ్రామంలో జరిగిన న్యాయ యాత్రలో వారు ప్రసంగించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఐదేళ్లు కావస్తున్న జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు కడప ఉక్కు పరిశ్రమ ఊసే లేదన్నారు ఉక్కు పరిశ్రమకు ఇంకా ఎన్నిసార్లు శంకుస్థాపనలు చేస్తారు పరిశ్రమ నిర్మాణం చేపట్టారా అని ఆమె సూటిగా ప్రశ్నించారు. కనీస మద్దతు ధర కూడా లేక వర్షాలు పడక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగాలు చేసుకుందామనుకున్న ఉద్యోగాలు కూడా జగన్ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు అన్నారు. 175 నియోజకవర్గాలలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం కమలాపురం అన్నారు. చాలా గ్రామాలకు కనీసం రోడ్లు కూడా లేని పరిస్థితి ఉందన్నారు.అంతే కాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు నాయకులు అందరూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఎవరైనా ఎదురు తిరిగితే వారిని హత్య చేసి చంపుతున్న పరిస్థితి జిల్లాలో ఏర్పడిందన్నారు యాదవ పురం గ్రామానికి చెందిన బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన అదిమూలం శ్రీనివాస్ యాదవ్ ను ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అనుచరులు అత్యంత కిరాతకంగా హత్య చేసి చంపటం బాధాకరమన్నారు ఇలాంటి సంఘటనలు అనేకం జరుగుతున్న పోలీసు యంత్రాంగం పట్టి పట్టనట్టు వ్యవహరిస్తోందని వారికి ప్రాణహాని ఉందని గతంలో కలెక్టర్ పోలీస్ లకు విన్నవించుకున్న వారి నిర్లక్ష్యం వల్లనే శ్రీనివాస్ హత్యకు గురయ్యాడన్నారు ఐదేళ్లు అవుతున్నా వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులకు శిక్ష పడలేదని జగన్మోహన్ రెడ్డి సొంత చిన్నాయన హత్య కేసులో నిందితులుగా ఉన్న వైఎస్ అవినాష్ రెడ్డికి ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడం పనికిమాలిన చర్య అని ఇంతకంటే నీచమైన చర్య ఇంకొకటి ఉండదని ఆమె దుయ్యబట్టారు ధర్మానికి ఆ ధర్మానికి న్యాయానికి అన్యాయానికి మధ్య యుద్ధం జరుగుతుందని ఈ యుద్ధంలో ధర్మం వైపు ఉన్న నన్ను పార్లమెంటరీ సభ్యురాలుగా గెలిపించాలని ఆమె కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేసు, కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర మాట్లాడుతూ జిల్లాలో భూ కబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయని ఎవరైనా ఎదురు తిరిగిన వారిని హత మారుస్తున్న పరిస్థితి ఉందన్నారు కమలాపురం నియోజకవర్గం అత్యంత వెనుకబడి ఉందని ఇంకా చాలా గ్రామాలకు రోడ్లు లేని పరిస్థితి ఉందన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాపా జిల్లాకు ఏమీ చేయలేదని జిల్లాలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులో పూర్తి చేయకుండా కాలయాపన చేసిందన్నారు రైతులకు ఇచ్చే డ్రిప్పు స్ప్రింక్లర్ ఇతర వ్యవసాయ పరికరాలు ఇవ్వకుండా ఎగ్గొట్టిందన్నారు రైతులు అప్పులల్లో కూరుకుపోయారని అప్పుల నుండి విముక్తి రావాలంటే తమను గెలిపించాలని ఆమె. కోరారు. దేశంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి అనేక ఆర్థిక అరాచకాలకు పాల్పడింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గురించి ఇక చెప్పనవసరం లేదు సామాన్యులకు సామాన్యుల ఆస్తులకు భూములకు ప్రాణాలకు రక్షణ కరువైపోయినది వంక, వాగు, గుట్ట,కొండ, పోరంబోగు, దేవాదాయ ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవడం ప్రైవేటు వ్యక్తుల భూములు కూడా దౌర్జన్యంగా లాక్కోవడం ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి కమలాపురం నియోజకవర్గం నేటికీ వెనుకబడే ఉన్నది నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల క్రితం ప్రారంభం చేసిన గాలేరు నగరి ప్రజల స్రవంతి జి ఎన్ ఎస్ ఎస్ అందరు భాగంలోని సాగర్ వంటి ప్రాజెక్టులు నేటికీ పూర్తికాలేదు రైతులు సాగునీరు లేక ప్రజలకు తాగునీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత, సిపిఐ నాయకులు చంద్రశేఖర్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు



ఖాజీపేట, మేజర్‌న్యూస్: అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని ఖాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రామాంజులు పేర్కొన్నారు . ఆదివారం మండల పరిధిలోని పెన్నా నది పరివాహక ప్రాంతం నుంచి కొంతమంది అక్రమంగా ఇసుక ను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని ఖాజీపేట స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామాంజులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ రామంజులు తెలిపారు..

# ఎన్నికలు ముగిసే వరకు విద్యాసంస్థల అడ్మిషన్లు ఆపాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య ఆధ్వర్యంలో కడప వైయస్సార్ ప్రెస్ క్లబ్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఆర్ ఎస్.వై.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యవంశీ యాదవ్, ఆర్ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి భాస్కర్, జిల్లా కార్యదర్శులు పవన్, తరుణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వేడిపెరిగింది, ఎన్నికల ప్రచారం నేపథ్యంలో రాయలసీమ శాసనమండలి సభ్యులు సహకారంతో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలో వాలంటీర్స్ సహకారంతో పిల్లల తల్లిదండ్రులతో పాఠశాలల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంలో ఇరు పార్టీలు ఎవరికి తోచిన పద్ధతిలో పిల్లల ద్వారా తల్లిదండ్రులను స్కూలుకు పిలిపించుకొని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం విద్యార్థులను ఎన్నికల్లో ఉపయోగ పెట్టుకోకూడదని ఆదేశాలు ఉన్నప్పటికీ కడప జిల్లాలో స్కూలు, కాలేజీల యాజమాన్యం, సిబ్బంది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి కొత్త తరహా ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. ఎన్నికల ముగిసే వరకు ప్రత్యేక తరగతుల పేరిట పిల్లల తల్లిదండ్రులను స్కూల్స్ కాలేజీల దగ్గరికి పిలవకుండా ఎన్నికల కోడ్ అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు స్కూల్స్, కాలేజీలలో అడ్మిషన్ల తీసుకోవాలని డోర్‌టుడోర్ క్యాంపియన్ ఆపేటట్టు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తక్షణమే రాష్ట్రంలో రాయలసీమ కడప జిల్లా లాంటి ప్రధానమైన ప్రాంతాలలో మే 13వ తేదీ వరకు ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల యాజమాన్యం అడ్మిషన్ పేరట గాని ప్రత్యేక తరగతుల పేరిట గాని తమ విద్యాసంస్థల బ్రోచర్లు పట్టుకొని ప్రచారం చేయకుండా చర్యలు తీసుకొని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారు లకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.ఆర్.ఎస్.వై.ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, బెన్నీ, శ్రావణ సాయి, చరణ్ దీపక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల పట్ల సిఎం జగన్ కు ప్రత్యేక అభిమానం

## ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ స్థానిక ఆర్యవైశ్యుల పట్ల సిఎం జగన్ కు ప్రత్యేక అభిమానం వుందని ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వాసవీ క్లాత్ మర్చంట్ కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్యులతో వైసీపీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రొద్దుటూరుకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ వైసీపీ హయాంలో ప్రొద్దుటూరు నుండి చిప్పగిరి ప్రసాద్, మారుతీ ప్రసాద్ అనే ఇరువురు ఆర్యవైశ్యులకు టిటిడి బోర్డు మెంబరుగా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి చొరవ, సీఎం జగన్ నిబద్ధత మరువలేనిదన్నారు. రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన ఆర్యవైశ్యులకు రానున్న కాలంలో రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. ఆర్యవైశ్యులకు ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఆర్యవైశ్యుల భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఆర్యవైశ్యులంతా ఏకపక్షంగా ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బుశెట్టి రామ్మోహన్ రావు, చిప్పగిరి ప్రసాద్, మారుతీ ప్రసాద్, సి. వి. సురేష్, వంకదారి నరేంద్ర రావు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబరు కాకర్ల నాగశేషారెడ్డి, ఆర్యవైశ్యులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని రాచ పల్లి పంచాయతీలోని మంగళపల్లి. హరిజన వాడ .చిన్న కొండ వాండ్లపల్లి. నడింపల్లి.ఎగువ కొవ్వూరు వాండ్లపల్లి. దిగువ కొవ్వూరు వాండ్ల పల్లి. కొవ్వూరు వాండ్లపల్లి. బీదవాండ్ల పల్లి.సరస్వతి పల్లి పంచాయతీలో హరిజనవాడ .నాయనవారిపల్లి. ఉడుము వారి పల్లి. సరస్వతి పల్లి కస్పా గ్రామంలో ఆదివారం టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఆయనకు పూలమాలలతో మహిళలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూ తాను రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. తమను టిడిపి పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే నియోజకవర్గం అంతా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన సరస్వతి పల్లి లోని భాస్కర్ రెడ్డి. స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో భాగంగా ఏ పార్టీ నాయకులు గానీ ప్రచారం చేసుకోవొచ్చునని అధికార. దర్పముతో రాయచోటి ఎమ్మెల్యే. శ్రీకాంత్ రెడ్డి వైసీపీ నాయకులు టిడిపి నాయకులను కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాంటివి మా దృష్టికి వస్తే ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. టిడిపి కార్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకు వస్తే మీ సమస్యను నా సమస్యగా తీసుకుంటానాని కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల భాష మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి .టిడిపి నాయకులు గడికోట భాస్కర్ రెడ్డి. చెన్నూరు బాబు. వెంకటరమణ నాయుడు కదిరిప్పనాయుడు రఘునాథ నాయుడు. అన్నయ్య. శివయ్య.ఎం వెంకటరామరాజు. చిట్టి రెడ్డయ్య. నాగభూషణ్ రెడ్డి. గురిగింజ కుంట గంగాధర్ నాయుడు గాలివీడు సురేంద్ర నాథ్ రెడ్డి, దేవదర్శన్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, చలపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నాయకులు పుట్టా సమక్షంలో తెదేపాలో చేరిక



మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరు మున్సిపాలిటీ రెండవ వార్డు చిన్నయ్య గారి పల్లి గ్రామానికి చెందిన మాజీ కౌన్సిలర్ సి. బ్రహ్మానంద రెడ్డి, %ూ%. వెంకట సుబ్బారెడ్డి,%ూ%. వాసుదేవ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి తో పాటు వారి అనుచర వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకు సుమారు 40 కుటుంబాలు వారు మైదుకూరు నియోజవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం ఇస్తానని కష్టపడిన వారికి ఎప్పుడు గుర్తు ఉటుందనీ తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, ధనపాల జగన్, బియన్ శ్రీనివాసులు, కొప్పర్తి మధుసూదన్ రెడ్డి, హజరత్ రెడ్డి, ద్వార్శల గురువిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, పొలిమేర రవిశంకర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, కటారి కృష్ణ, ఆకుల కృష్ణయ్య, పాల మాబు,దనపాల యుగంధర్,రవి, లక్ష్మీనారాయణ, కుర్రా రాధ, ఖాదర్ బాషా, కోన సుబ్బారావు, కొండపేట షరీఫ్, ముడియం ప్రసాద్, వెంకటేశ్వర్లు, మాదం రమణ, రాకెట్ రఫీ, తదితర నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు..

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

## ఘనంగా పదవతరగతి వీడ్కోలు సమావేశం



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం శ్రీ నలంద పాఠశాల యందు శనివారం రోజు జరిగిన పదవ తరగతి వీడ్కోలు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కళావతి, మండల విద్యాశాఖ అధికారి ఎం శంకరయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కళావతి మాట్లాడుతూ విద్యార్థులు చదివే కాకుండా అన్ని రంగాలలో ఈ పాఠశాలలో మంచి ప్రతిభను కనబరుస్తున్నారని, అలాగే గతంలో ఏర్పాటు చేసిన విద్య వైజ్ఞానిక సంబరాలలో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు వారు వివరించిన తీరు చాలా చక్కగా ఉందని వారు తెలియజేశారు. మండల విద్యాశాకాధికారి శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి అటు తల్లిదండ్రులకు ఇటు మీరు చదువుతున్నటువంటి విద్యాసంస్థకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని వారు పేర్కొన్నారు. అలాగే చేతి వ్రాత మారితే తలరాత మారుతుంది ఈ పాఠశాలలోని విద్యార్థులందరికీ మంచి చక్కని విద్య అందించాలనే దృఢ సంకల్పంతో యాజమాన్యం ప్రతి విద్యార్థికి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని వారన్నారు.పాఠశాల కరస్పాండెట్ బాలు గారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి తరగతికి పరిమితమైన విద్యార్థుల సంఖ్యతో మంచి నైపుణ్యం కలిగినటువంటి విద్యను అందించడానికి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లల్లో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికి తీయటానికి పాఠశాల యాజమాన్యం అహర్నిశలు కృషి చేస్తుందని వారన్నారు. పాఠశాలలో నిర్వహించేటువంటి ప్రతి కార్యక్రమాలలో కూడా మా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మా విద్యార్థులందరికీ మంచి ప్రోత్సాహం అందిస్తున్నారని వారు అన్నారు అందుకు తల్లిదండ్రులు కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# బొలెరో - లారీ ఢీ

## యువకుడు అక్కడక్కడ దుర్మరణం, మరో యువకునికి తీవ్ర గాయాలు



మదనపల్లి క్రైమ్ మేటర్‌న్యూస్ :మొలకలచెరువు సరిహద్దులో లారీ - బొలెరో ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషాధాకర ఘటనపై మృతుని కుటుంబీకులు, పోలీసుల కథనం మేరకు వివరాలు... మదనపల్లి సోసైటీ కాలనీకి చెందిన వెంకట సాయి (25), వివేక్ (23) బొలెరో లో బళ్లారి నుంచీ మదనపల్లెకు వస్తుండగా ములకలచెరువు వద్ద ప్రమాదం జరిగింది.. గాయపడ్డ బాధితుని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా మృతదేహాన్ని కదిరి ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

# చేనేత రంగానికి మహర్దశను తీసుకొస్తా

## ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా

మదనపల్లె,మేజర్‌న్యూస్: చేనేత రంగానికి మహర్దశను తీసుకొస్తానని, నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు ఇమేజ్ పెంచుతానని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా హామీ ఇచ్చారు. ఆదివారం నీరుగట్టువారిపల్లెలోని తొగటవీర క్షత్రియ నాయకులు,టిడిపి నాయకులను కలుసుకొని వారి మద్దతు కూడగట్టారు.తొగటవీర క్షత్రియ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి రత్నమయ్య తెలుగుదేశం పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.అదేవిధంగా జిల్లా చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ పట్టుచీరలకు నీరుగట్టువారి పల్లి ఎంతో ప్రసిద్ధిగాంచిందన్నారు.వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువమంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వైకాపా విధానాలతో చేనేత రంగం కుదేలైందన్నారు.షాజహాన్ బాషా గెలుపు కోసం,చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు.